www.prajasakti.com

ప్రజాశక్తి

గురువారం 21 డిసెంబర్ 2023

వైసిపి మహిళా విభాగం కార్యదర్శిగా శాంతకుమారి

ప్రజాశక్తి- తాళ్లరేవు

వైసిపి జిల్లా మహిళా విభాగం కార్యదర్శిగా పెట్ల శాంతకుమారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా జార్జిపేట ఎంఎల్కె నగర్లో ఆమె భర్త వ్యవసాయ శాఖ విశ్రాంత జెడి పెట్ల సూర్యనారాయణ రాజుతో కలిసి విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గతంలో ముమ్మిడివరం ఎఎంసి డైరెక్టర్గా, అమలాపురం పార్లమెంటరీ మహిళా విభాగం కార్యదర్శిగా పని చేసినట్లు చెప్పారు. మహిళా విభాగం జిల్లా కార్యదర్శిగా తనను నియమించిన ఎంఎల్ఎ పొన్నాడ సతీష్కుమార్కు, సిఎం జగన్కు, జిల్లా అధ్యక్షులు బాల మునికుమారిలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పట్ల మరింత విశ్వాసంతో పని చేస్తామని అన్నారు.

విలేకరులతో మాట్లాడుతున్న శాంతకుమారి

సర్వత్రా నిరసన గళం

- నిరవధిక సమ్మెలోకి సర్వశిక్ష ఉద్యోగులు
- సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ అమలు కోసం మెడికల్ రిప్స్
- భూహక్కు చట్టం రద్దు కోసం న్యాయవాదులు
- కనీస పింఛను కోసం ఇపిఎఫ్ పెన్షనర్లు నిరసనలు

నిరవధిక సమ్మెలోకి సర్వశిక్ష ఉద్యోగులు

ప్రజాశక్తి - కాకినాడ

డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్లో పనిచేసే సర్వశిక్ష అభియాన్ 18 రకాల క్యాడర్లకు చెందిన ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. బుధవారం నుంచి రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మెలో భాగంగా కాకినాడ ధర్నా చౌక్ వద్ద నిరసనను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎంఎల్సి ఇళ్ల వెంకటేశ్వరరావు(ఐవి) పాల్గొని మాట్లాడారు. ప్రతిపక్ష నాయకుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర సందర్భంగా సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులకు ఇచ్చిన రెగ్యులరైజ్ హామీని సాధించుకునేందుకు పోరాడాలని పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చి ఐదేళ్లు కావస్తున్నా ఉద్యోగుల, కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో జగన్మోహన్ రెడ్డి విఫలమయ్యారని విమర్శించారు. అంగన్వాడీల సమ్మె సందర్భంగా మీరు చెప్పింది మేము చేయాలా? అని మంత్రి మాట్లాడుతుంటే మీకెందుకు ఓటేయాలని ప్రజలు ప్రశ్నిస్తున్నారని ఎద్దేవా చేశారు.

సర్వ శిక్ష ఉద్యోగుల సమ్మె శిబిరంలో మాట్లాడుతున్న ఎంఎల్సి ఐవి

తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేసినా దురహంకారం, దొర అహంకారం వల్ల కెసిఆర్ అధికారాన్ని కోల్పోయాడని జగన్ గుర్తుంచుకోవాలన్నారు. నిత్యవసర సరుకులు ధరలు విపరీతంగా పెంచుతున్న ప్రభుత్వానికి ఉద్యోగుల జీతాలు పెంచాల్సిన బాధ్యత లేదా? అని ప్రశ్నించారు. నెలల తరబడి జీతాలు పెండింగ్లో పెడితే కుటుంబ పోషణ ఎలా అని ప్రశ్నించారు. సర్వశిక్ష అభియాన్ ఉద్యోగులు నిరవధిక సమ్మెకు దిగాల్సిన పరిస్థితులకు రాష్ట్ర ప్రభుత్వమే కారణమని, తక్షణం ఉద్యోగుల డిమాండ్లన్నీ పరిష్కరించి సమ్మెను విరమింప చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమ్మె శిబిరాన్ని సిఐటియు జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దువ్వా శేషబాబ్జి, చెక్కల రాజ్కుమార్ మద్దతు తెలిపారు. యునైటెడ్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నగేష్, సిఐటియు నగర అధ్యక్షులు పలివెల వీరబాబు, స్టూడెంట్ జెఎసి నాయకులు పండు మద్దతుగా మాట్లాడారు. **సామర్లకోట రూరల్** సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగులు నిరసన తెలిపి ఎంఇఒ వై.శివరామకృష్ణయ్యకు సమ్మె నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా జెఎసి నాయకులు ఎం.సుబ్రహ్మణ్యం, ఎ.వీర్రాజు, శ్రీనివాసరావు, ప్రశాంతి, ఆర్.విజయ్కుమారి, కె.నాగమణి, కె.కామేశ్వరరావు మాట్లాడారు. తమకు ఇచ్చిన హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం "సమాన పనికి సమాన వేతనం" ఇవ్వాలని వారు కోరారు. **గండేపల్లిలో** సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలోపాల్గొన్నారు. వీరి సమ్మెకు ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలిపాయి.

పిఠాపురం ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో మానవహారంతో నిరసన తెలుపుతున్న న్యాయవాదులు

భూ హక్కు చట్టాన్ని-2023ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - పిఠాపురం

ఆంధ్రప్రదేశ్ భూమి యాజమాన్య హక్కుల చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ ది బార్ అసోసియేషన్ పిఠాపురం ఆధ్వర్యంలో బుధవారం న్యాయవాదులు నిరసన కార్యక్రమం చేపట్టారు. 12 వ అదనపు జిల్లా కోర్టు దగ్గర నుంచి పట్టణంలో ప్రధాన కూడళ్ళ మీదుగా మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి, ఉప్పాడ బస్టాండ్ సెంటర్లో మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి నశించాలని, న్యాయవాదుల సమ్మె పరిష్కారం చేయాలని, ప్రజల ఆస్తులకు భద్రత లేని ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ ను రద్దు చేయాలని, స్థానిక సివిల్ కోర్టులకు జురెడిక్షన్ ఉండాలని, కోర్టులు చేయాల్సిన పని రెవెన్యూ అధికారులకు కట్టబెట్టడం తగదని పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎం. రాజారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలో ఎక్కడా లేని విధంగా ఎపి న్యూ ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ను తీసుకువచ్చిందన్నారు. ఈ చట్టం వల్ల ప్రజల ఆస్తులకు భద్రత కరువైందని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధ్యక్షుడు ఎస్ఎం.అలీ మాట్లాడుతూ ఈ చట్టం ప్రకారం టైటిలింగ్ అధికారి, అప్పిలేట్ అధికారి వద్ద భూవివాదాలు, ఆస్తి తగాదాలపై వారిచ్చే ఆర్డర్లపై ఆపిల్కు వెళ్లాలంటే హైకోర్టులకు మాత్రమే విచారణ పరిధి కల్పించారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్(ఐలు) జిల్లా ప్రధాన కార్యదర్శి గుదిమెల్ల శ్రీ భాస్కరాచార్యులు, న్యాయ వాదులు బంగారు రామకృష్ణ, పివిఎస్ఆర్.మూర్తి, కొంజర్ల అప్పారావు, వివి.నగేష్, ఎం.సత్యవతి, మహేష్, తదితరులు పాల్గొన్నారు. **కాకినాడ** ప్రజల ఆస్తులకు భద్రత లేని ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు చేయాలని కాకినాడ బార్ అసోసియేషన్ న్యాయవాదులు మూడవ రోజు రిలే నిరాహారదీక్ష నిర్వహించారు. దీక్షా శిబిరం నుంచి ప్రదర్శనగా జడ్పి సెంటర్ వద్ద మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా బార్ సెక్రటరీ చెక్కా శ్రీనివాస్ మాట్లాడుతూ ఎపి ప్రభుత్వం చీకటిలో తీసుకువచ్చిన ఎపి ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ వల్ల ప్రజల ఆస్తులకు భద్రత లేదని తెలిపారు. ఈ చట్టంలో ప్రభుత్వం నియమించిన అధికారులకు సివిల్ చట్టం పట్ల అవగాహన లేకుండా ప్రజా ప్రతినిధులు చెప్పు చేతల్లో పనిచేసే ప్రమాదం ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బార్ ప్రెసిడెంట్ ముత్తంటి విశ్వేశ్వరరావు, సీనియర్ న్యాయవాదులు జవహర్ ఆలీ, కాకర్ల వెంకటేశ్వరరావు, బొగ్గవరపు గోకుల కృష్ణ, బి.రాధాకృష్ణ పాల్గొనగా, రిలే నిరాహారదీక్షలో సీనియర్ న్యాయవాదులు ఎవిసిహెచ్ఎస్.మూర్తి, జెబి.శర్మ, రామ్ మోహన్, అనీల్, రాధాకృష్ణ, శకుంతల, రాజబాబు, వెంకటరావు కూర్చున్నారు.

మెడికల్ రిప్స్ సమ్మె విజయవంతం

నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న మెడికల్ రిప్స్

ప్రజాశక్తి - కాకినాడ

సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ను పటిష్టంగా అమలు చేయాలని మెడికల్ రిప్స్ చేపట్టిన సమ్మె విజయవంతమైంది. ఇందులో భాగంగా పోస్టాఫీసు సెంటర్ నుంచి జడ్పి సెంటర్ వరకూ ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర సంయుక్త ప్రధాన కార్యదర్శి సి.వెంకట్రావు మాట్లాడారు. కేంద్రం తీసుకొచ్చిన 4 లేబర్ కోడ్లు రద్దు చేయాలన్నారు. సేల్స్ ప్రమోషన్ ఎంప్లాయిస్ యాక్ట్ 1976 ను పటిష్టంగా అమలు చేయాలన్నారు. రిప్స్ను హైలీ స్కిల్డ్ ఎంప్లాయిస్గా గుర్తించి కనీస వేతనాలు అమలు చేయాలన్నారు. ఔషధ రంగంలో ప్రభుత్వ కంపెనీలను బలోపేతం చేయాలని, ప్రయివేటు మందుల కంపెనీల ఆగడాలు అరికట్టాలన్నారు. కేంద్ర ప్రభుత్వం నియమించిన త్రిసభ్య కమిటీని పని చేయించాలన్నారు. మెడికల్ రిప్స్కు పని పద్దతులు రూపొందించాలని, జియో ట్యాగింగ్ రద్దు చేయాలన్నారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ మెడికల్ రిప్స్ ప్రజలందరి శ్రేయస్సు కోసం ఉద్యమాలు చేయడం అభినందనీయమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం మందులు వైద్య పరికరాలపై జిఎస్టిని పూర్తిగా తొలగించాలని, ప్రభుత్వ వైద్య ఆరోగ్య రంగాలకు నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. వివిధ రంగాల కార్మికులు, ప్రజలు మెడికల్ రిప్స్ సమ్మెను బలపరచాలని సిఐటియు కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ కాకినాడ బ్రాంచ్ అధ్యక్ష కార్యదర్శులు ఎంఎ.స్వామి, ఎఆర్సి.వర్మ, రాష్ట్ర కోశాధికారి దుంపల ప్రసాద్, దీక్షితులు, సత్య శ్రీనివాస్, ఉమా శంకర్, రామకృష్ణ, షంషుద్దీన్, దుర్గా ప్రసాద్, కిశోర్, రామ్మోహన్, అయ్యప్ప, అశోక్ కుమార్, శ్యామ్ కుమార్, వెంకన్న, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

ఇపిఎఫ్ పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని ఎపిఆర్పిఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సత్తిరాజు డిమాండ్ చేశారు. ఆలిండియా కో-ఆర్డినేషన్ కమిటీ ఆఫ్ ఇపిఎఫ్ పెన్షనర్స్ అసోసియేషన్ పిలుపు మేరకు బుధవారం స్థానిక బోట్ క్లబ్ వద్ద ధర్నా, రాస్తారోకో నిర్వహించారు.

ధర్నాలో పాల్గొన్న ఇపిఎఫ్ పెన్షనర్లు

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇపిఎఫ్ పెన్షనర్లు దేశవ్యాప్తంగా 75 లక్షల మంది ఉన్నప్పటికీ వారిలో 35 లక్షల మందికి కనీస పెన్షన్ వెయ్యి రూపాయలు కూడా చెల్లించలేని పరిస్థితిలో కేంద్ర ప్రభుత్వం ఉందన్నారు. ఇపిఎఫ్ఒ వద్ద ఉన్న తమ జీతాల నుంచి చెల్లించిన మొతంపై రూ.50 వేల కోట్లు వడ్డీగా వస్తుందని అన్నారు. అందులో ఇపిఎఫ్ఒ కేవలం రూ.14 వేల కోట్లు మాత్రమే పెన్షనర్లకు పెన్షన్ రూపంలో చెల్లిస్తుందన్నారు. 2014లో అధికారంలోకి వచ్చిన బిజెపి ప్రభుత్వం మూడు వేల రూపాయలు పెన్షన్ చెల్లిస్తానన్న హామీ నేటికి అమలు జరపలేదన్నారు. పెన్షనర్ల పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబించే నిర్లక్ష్య ధోరణికి నిరసనగా రాబోయే ఎన్నికల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలని ఓడించే దానికి పెన్షనర్లు సిద్ధంగా ఉండాలని సత్తిరాజు పిలుపు ఇచ్చారు. అనంతరం ఎన్ఫోర్స్మెంట్ అధికారి టి.శివదాసుకి డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర కోశాధికార సిహెచ్.సత్యనారాయణ రాజు, కర్రి బాబూరావు, బి.వీరభద్రరావు, మోహనమురళి, యుఎస్ఎన్.రెడ్డి, బి.అశోక్, జోగా అప్పారావు, ప్రసాదు, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ

ప్రజాశక్తి - పిఠాపురం

మండలంలోని లక్ష్మీ నరసాపురం గ్రామంలో బుధవారం స్మార్ట్ ఆరోగ్యశ్రీ కార్డులను స్థానిక ఎంఎల్ఎ పెండెం దొరబాబు చేతుల మీదకు అందజేశారు. లక్ష్మీనరసాపురంలో సర్పంచ్ ఏడుకొండలు అధ్యక్షతన జరిగిన ఆరోగ్యశ్రీ నూతన కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పేద, సామాన్య ప్రజలను దృష్టిలో ఉంచుకుని రూ.5 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంపుదల చేసినట్లు తెలిపారు. అనంతరం 581 మంది లబ్ధిదారులకు ఆరోగ్యశ్రీ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కన్నాబత్తుల కామేశ్వరరావు, జడ్పి వైస్ ఛైర్మన్ బుర్రా అనుబాబు, గండేపల్లి బాబీ, విరవ పిహెచ్సి వైద్యాధికారిణి ఇందిర, సిబ్బంది, సర్పంచులు నడిగట్ల చింతలరావు, నల్లా రాంబాబు, ఎంపిటిసి సభ్యులు జవ్వాది వాడపల్లి, నాయకులు బాలిపల్లి రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సర్టిఫికెట్ల అందజేత

ప్రజాశక్తి - పెద్దాపురం

మండల పరిధిలోని వివిధ పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో నలుగురు విద్యార్థులు జిల్లా స్థాయి పోటీలో విజయం సాధించి విజయవాడలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారని వినియోగదారుల సంఘం డివిజన్ అధ్యక్షులు భళ్లమూడి సూర్యనారాయణ మూర్తి అన్నారు. పెద్దాపురం మండలం కొండపల్లి జిల్లా పరిషత్ హైస్కూల్లో బుధవారం జరిగిన సభలో విద్యార్థులందరికీ సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ ఎం.ఫణి కుమార్ పాల్గొన్నారు.

ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తాం

-యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి హెచ్చరిక

ప్రజాశక్తి - యంత్రాంగం

రాష్ట్ర ప్రభుత్వం తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే అంగన్వాడీలకు ఉన్న వారసత్వ పటిమతో ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి హెచ్చరించారు.

పెద్దాపురం అంగన్వాడీలు చేపట్టిన నిరవధిక సమ్మె బుధవారం నాటికి 9వ రోజుకు చేరింది. మున్సిపల్ సెంటర్లోని సమ్మె శిబిరం వద్ద వంటా వార్పు నిర్వహించారు. య యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు జి.బేబిరాణి పాల్గొన్నారు. రాష్ట్రంలో లక్షా నాలుగు వేల మంది అంగన్వాడీలు సమస్యల పరిష్కరించాలని ప్రభుత్వం దృష్టికి పలు రూపాల్లో వినతిపత్రాలు అందించారన్నారు. ప్రభుత్వం స్పందించని నేపథ్యంలోనే తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మెలోకి వెళ్లాల్సి వచ్చిందన్నారు. అంగన్వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, లేనిపక్షంలో తమ పోరాటాన్ని మరింతగా ఉధృతం చేస్తామని ఆమె హెచ్చరించారు. అంగన్ వాడీల ఉద్యమానికి కర్ణాటక బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు రత్నకుమార్ చెన్న య్, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు శిబిరాన్ని సందర్శించి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు వడ్డి సత్యనారాయణ, చింతల సత్యనారాయణ, గడిగట్ల సత్తిబాబు, గూనూరి వెంకటరమణ, శ్రీనివాస్, క్రాంతి కుమార్ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు దాడి బేబీ, అమల, ఎస్తేరు రాణి పాల్గొన్నారు. **కాకినాడ** స్థానిక ధర్నా చౌక్ వద్ద జరుగుతున్న అంగన్వాడీల నిరసన కార్యక్రమంలో భాగంగా బుధవారం భిక్షాటన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో పిడిఎఫ్ ఎంఎల్సి ఐ.వెంకటేశ్వరరావు పాల్గొని సంఘీభావం తెఇపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయకుండా బెదిరింపు ధోరణిలో వ్యవహరించడం సరికాదన్నారు. అంగన్వాడీ వర్కర్లు హెల్పర్లు గొంతెమ్మ కోరికలు కోరడం లేదని పెరుగుతున్న నిత్యవసర వస్తువుల ధరలకు అనుగుణంగా అదేవిధంగా ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ లను అమలు చేయాలని మాత్రమే విజ్ఞప్తి చేస్తున్నారన్నారు. సమస్యలు పరిష్కారం చేసే వరకు తమ మద్దతు ఉంటుందన్నారు. యూనియన్ జిల్లా కోశాధికారి రవణమ్మ, సిఐటియు జిల్లా కోశాధికారి మలకా వెంకటరమణ, సిఐటియు జిల్లా నగర అధ్యక్షులు పలివెల వీరబాబు భిక్షాటన కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు నీరజ, జ్యోతి, రమా, జి.రమణమ్మ, మున్ని, సరోజి, తదితరులు పాల్గొన్నారు. **కరప** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహిస్తున్న అంగన్వాడీల ఆందోళనలో యూనియన్ నాయకులు పి.వీరవేణి, ఎస్.వరలక్ష్మి, బి.రాంప్రసాద్ మాట్లాడుతూ వైఎస్ జగన్ ఎన్నికల ముందు ఒక మాట, అధికారంలోకి వచ్చాక ఒక మాట మాట్లాడి అంగన్వాడీలను మోసం చేశారని ఆరోపించారు..అనంతరం అంగన్వాడీలు గ్రామంలో తమ సమస్యలను వివరిస్తూ భిక్షాటన చేశారు. ఈ కార్యక్రమంలో ఎం.భవాని, నారాయణమ్మ, జ్యోతి, కల్పలత, పి.లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. **ఏలేశ్వరం** సమ్మెలో భాగంగా ప్రత్తిపాడులో వంటావార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీల సమ్మెకు సహకార సంఘం ఉద్యోగుల జిల్లా అధ్యక్షుడు కడగల ఆదినారాయణ, ఆశా కార్యకర్తల సంఘ నాయకురాలు సిహెచ్.వెంకటలక్ష్మి, సిఐటియు ప్రతిపాడు మండల కార్యదర్శి రొంగల.ఈశ్వరరావు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సంఘం సెక్టార్ అధ్యక్ష కార్య దర్శులు కాకరపల్లి సునీత, అల్లా డి లక్ష్మి, కె.హేమ లత, కె.నాగ పాల్గొ న్నారు. **పెదపూడి** పెదపూడిలో దుకాణాల వద్ద భిక్షాటన చేస్తూ అంగన్వాడీలు నిరసనను కొన సాగిం చారు. ఈ సందర్భంగా సిఐ టియు నాయకు రాలు రాజేశ్వరి మాట్లా డుతూ రాష్ట్ర ప్రభుత్వం అంగన్ వాడీల సమ్మెను దుర్మార్గంగా అణిచివేయాలని ఇతర ప్రభు త్వ ఉద్యో గుల్ని తమపై ప్రయోగిస్తుందన్నా రు. ఇటువంటి చౌకబారు చర్యల వల్ల జగన్ ప్రభుత్వం అబాసుపాలు అవుతుం దన్నారు. ఈ కార్యక్రమంలో జి.సత్యవతి, వి.భారతి, కుమారి, సత్యనారా యణమ్మ, తదితరులు పాల్గొన్నారు. **కాజులూరు** కాజులూరు పంచా యతీ వద్ద జరుగుతున్న అంగన్వాడీల నిర సన దీక్షలో కాకినాడ జిల్లా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు టేకుమూడి ఈశ్వరరావు, కెఎస్.శ్రీనివాస్ పాల్గొని మద్దతు తెలిపారు. అంగన్వాడీల ఉద్యమానికి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీలు, ఆయాలు పాల్గొన్నారు. **పిఠాపురం** స్థానిక ప్రాజెక్ట్ కార్యాలయం వద్ద అంగన్వాడీలు వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబీరాణి, జిల్లా కార్యదర్శి చంద్రావతీ పాల్గొని మాట్లాడారు. సమ్మెకు ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు పద్మ, సిఐటియు మండల అధ్యక్ష, కార్యదర్శులు కరణం విశ్వనాథం, కుంచే చిన్న మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో తులసి, ప్రసన్న, దుర్గ, భవాని, నూకరాజు, రాణి తదితరులు పాల్గొన్నారు. **జగ్గంపేట రూరల్** స్థానికంగా నిర్వహిస్తున్న అంగన్వాడీల ఆందోళనలో వంటా వార్పు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు జి.బేబిరాణి పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.క్రాంతి కుమార్, జగ్గంపేట మండల అంగన్వాడీ అధ్యక్ష కార్యదర్శులు రత్నం, సుజాత, కోశాధికారి రాజేశ్వరి, ఆయా సెక్టార్ల వర్కర్లు పాల్గొన్నారు. **తాళ్లరేవు** స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద జరుగుతున్న నిరసన కార్యక్రమంలో భాగంగా చెరువుగట్టు సెంటర్ నుంచి సంతపేట వరకు భిక్షాటన చేశారు. వారికి మద్దతుగా వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు టేకు మూడి ఈశ్వరరావు, తణుకు రాజు, అదృష్టదీపుడు, కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వల్లు రాజుబాబు నిలిచారు. అంగన్వాడి కార్యకర్తలు సత్య, అరుణ, నిర్మల , ఆదిలక్ష్మి, పద్మజ, శ్రీదేవి నాయకత్వం వహించారు.

ప్రత్తిపాడు ఐసిడిఎస్ కార్యాలయం వద్ద రోడ్డుపై భోజనం చేస్తూ నిరసన తెలుపుతున్న అంగన్వాడీలు

పిఠాపురంలో మాట్లాడుతున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షురాలు బేబిరాణి

పెదపూడిలో భిక్షాటన చేస్తున్న అంగన్వాడీలు

కార్టూ'నిజం'

అలా అయితే...మనం బలహీనులం అయిపోతాం.. కద్సార్..!!!

ఎన్నికల సమాచారాన్ని సిద్ధం చేయాలి

-వార్షిక తనిఖీల్లో డిఐజి అశోక్కుమార్ ఆదేశం

ప్రజాశక్తి - కాకినాడ

రాబోయే ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర కేంద్రంలోని ఉన్నతాధికారులకు అవసరమైన సమాచారాన్ని సన్నద్ధం చేయాలని ఏలూరు రేంజ్ డిఐజి జివిజి.అశోక్ కుమార్ ఆదేశించారు. వార్షిక తనిఖీల్లో భాగంగా బుధవారం జిల్లా ఎస్పి కార్యాలయంలో ఆయన తనిఖీలు చేశారు. జిల్లా పోలీసు కార్యాలయ పరిపాలనాధికారి శివరామరాజు, సంబంధిత విభాగాల మినిస్టీరియల్ సిబ్బంది వారి విభాగాల వారీగా సమర్పించిన వార్షిక ప్రగతి నివేదికలను ఆయన పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న ఎన్నికల దృష్ట్యా ఎన్నికల బందోబస్తు నిర్వహించే జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క సంక్షేమం, ఇతర విధి నిర్వహణ అవసరాల నిమిత్తం సకాలంలో స్పందించేలా సంసిద్ధంగా ఉండాలని ఆదేశించారు. ఇతర ఎన్నికల సంబంధిత ఉన్నతాధికారులకు అందించేలా సిద్ధం చేయాలన్నారు. పోలీసు స్టేషన్ స్థాయి నుంచి రావాల్సిన సమాచారాన్ని సేకరించేందుకు ఇప్పటి నుంచే సిబ్బందికి అవగాహన కల్పించాలని అన్నారు. అనంతరం డిసిఆర్బి, డిటిఆర్బి, స్పెషల్ బ్రాంచ్ కీలక విభాగాల వార్షిక పనితీరు నివేదికలను ఆయన పరిశీలించారు. పోలీసు పరేడ్ మైదానంలో సాయుధ బలగాల కవాతును వీక్షించి గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ తనిఖీలో ఎస్పి ఎస్.సతీష్ కుమార్, ఎస్పి(అడ్మిన్) పి.శ్రీనివాస్, ఆర్మ్డ్ రిజర్వ్ అడిషనల్ ఎస్పి బి.సత్యనారాయణ, జిల్లా పోలీసు కార్యాలయ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ శివరామరాజు, పలువురు డిఎస్పిలు, సిఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసు పేరేడ్లో గౌరవ వందనం స్వీకరిస్తున్న డిఐజి

ఉత్సాహంగా హ్యాక్థాన్ పోటీలు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో జరుగుతున్న స్మార్ట్ ఇండియా హ్యాకథాన్ 2023 గ్రాండ్ ఫినాలే పోటీలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొని తమ ఆలోచనలకు పదును పెడుతున్నారు. ఈ కార్యక్రమం మంగళవారం రాత్రి ఒంటి గంట లకు విద్యార్థులు ఆటవిడుపు కోసం సరదాగా ఆడి పాడి అలరించారు. తమలో విజ్ఞానదాయక నైపుణ్యమే కాదు సాంస్కృతిక ప్రావీణ్యం కూడా ఉందని నిరూపిస్తూ డాన్సులు, గాన కచేరీలు చేశారు. చలిని సైతం లెక్క చేయకు నిద్రను దరిచేరనీయకుండా విద్యార్థులు ఈ విధంగా ఆటపాట లతో సరదాగా గడుపుతూ తమ ఆవిష్కరణలను కొనసా గించారు. బుధవారం ఉదయం 5 గంటలకు డీన్ జెడి.వెంకటేష్ ఆధ్వర్యంలో యోగా సాధన చేశారు. నేటి రాత్రి బెస్ట్గా నిలిచిన 5 బృందాలను బహు మతులతో సత్కరించనున్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిటిఇ ప్రతినిధులు 'యుక్తి' అంకుర సంస్థ వ్యవస్థాపకుడు ప్రణవ్ దీక్షిత్, ఐ 4 సి కంపెనీ మేనేజర్. సౌరభ్ ఉబాలే, ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.శ్రీనివాసరెడ్డి, డీన్ డాక్టర్ ఎస్.రమాశ్రీ, కో.ఆర్డినేటర్ ఎ.లక్ష్మణరావు, విభాగాధిపతులు వివిధ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థినీలు

విదేశీ విద్యా దీవెనకు నిధుల విడుదల

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకంలో 13 మంది విద్యార్థులకు, జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకంలో ఆరుగురు విద్యార్థులకు నిధులను విడుదల చేసినట్లు కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా తెలిపారు. బుధవారం తాడేపల్లిలోని సిఎం క్యాంప్ కార్యాలయం నుంచి కంప్యూటర్లో బటన్ నొక్కి విద్యార్థుల ఖాతాల్లోకి సిఎం జగన్ నిధులను విడుదల చేశారు. కలెక్టరేట్ నుంచి ఎంఎల్సి కర్రి పద్మశ్రీ, పెరికి కార్పొరేషన్ ఛైర్మన్ గంగాభవానిలతో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో జగనన్న విదేశీ విద్యా దీవెన పథకం కింద 13 మంది విద్యార్థులకు రూ.1,33,15,904 విడుదల చేశామని, అలాగే జగనన్న సివిల్ సర్వీసెస్ ప్రోత్సాహకంనకు సంబంధించి ఆరుగురు విద్యార్థులకు రూ.6.50 లక్షలను విడుదల చేసినట్లు తెలిపారు. క్యూఎస్ వరల్డ్ యూనివర్సిటీ ర్యాంకింగ్స్, టైమ్స్ హయ్యర్ ఎడ్యుకేషన్ ర్యాంకింగ్స్ ప్రకారం ఇంజనీరింగ్, మెడిసిన్, లా, జర్నలిజం మొదలైన 21 ఫ్యాకల్టీలలో టాప్-50 ర్యాంకుల్లో ఉన్న కళాశాలల్లో ప్రవేశం పొందిన ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థులకు రూ.1.25 కోట్ల వరకు, ఇతర విద్యార్థులకు రూ.1 కోటి వరకు పూర్తి ఫీజు రీయింబర్స్మెంట్ విమాన ప్రయాణం, వీసా ఖర్చులతో సహా దీనిద్వారా ప్రపంచంలోని టాప్ 320కి పైగా అత్యుత్తమ కళాశాలల్లో ఉచితంగా చదువుకునేందుకు మన రాష్ట్ర విద్యార్థులకు అవకాశం కల్పించిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ జెడి డివి.రమణమూర్తి, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి బి.నారాయణ, బిసి సంక్షేమ అధికారిణి ఎన్.రాజేశ్వరి, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

లబ్ధిదారులకు చెక్కును అందిస్తున్న కలెక్టర్, ఎంఎల్సి

కండువా వేసి పార్టీలోకి ఆహ్వానిస్తున్న నెహ్రూ

టిడిపిలో చేరిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి బాబూరావు

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

గండేపల్లి మండలం సురంపాలెంకి చెందిన వైసిపి జిల్లా ప్రధాన కార్యదర్శి పోస్ని బాబూరావు బుధవారం టిడిపిలో చేరారు. స్థానిక రావులమ్మ ఆలయం వద్ద ఆయన వైసిపికి రాజీనామా చేసి మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా బాబూరావు మాట్లాడుతూ వైసిపి పాలనలో అన్ని వర్గాలు మోసగించబడ్డారని, మరోసారి వైసిపి గెలిస్తే ప్రజలు బ్రతికే పరిస్థితి లేదన్నారు. అందుకే తాను వైసిపికి రాజీనామా చేసి మాజీ ఎంఎల్ఎ జ్యోతుల నెహ్రూ సమక్షంలో టిడిపిలో చేరానని తెలిపారు. తొందరలోనే సురంపాలెం సర్పంచ్ మారిశెట్టి గంగాభవాని కూడా టిడిపి తీర్థం పుచ్చుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌వివిఎస్.అప్పలరాజు, పోతుల మోహనరావు, కుంచే రామకృష్ణ, జీను మణిబాబు, యర్రంశెట్టి బాబ్జీ, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన జిల్లా కౌశల్ పోటీలు

సర్టిఫికెట్లు అందుకున్న విద్యార్థులు

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగరంలోని సాలిపేట పి.ఆర్ మున్సిపల్ కార్పొరేషన్ బాలికోన్నత పాఠశాలలో బుధవారం జిల్లా స్థాయి కౌశల్ ప్రతిభ పోటీలు ఘనంగా నిర్వహించారు. భారతీయ విజ్ఞాన మండలి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంకేతిక మండలి ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్విజ్, పోస్టర్ ప్రజెంటేషన్ అంశాల్లో 432 విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ సంయుక్త సంచాలకులు జి.నాగమణి మాట్లాడుతూ విద్యార్థుల్లో నైపుణ్య అభివృద్ధికి కౌశల్ లాంటి పోటీలు సహకరిస్తాయని తెలిపారు. పి.ఆర్ గవర్నమెంట్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వి.తిరుపాణ్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థి శాస్త్ర సాంకేతిక రంగాల్లో అభివృద్ధి కనబరిచి శాస్త్రవేత్తలుగా ఎదగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌశల్ సమన్వయకర్త ఎస్. వెంకటేశ్వరావు, ఉప విద్యాశాఖాధికారి ఆర్జె.డేనియల్ రాజు, జిల్లా సైన్స్ అధికారి ఎం.శ్రీనివాస్ వినీల్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా దత్త జయంతి

పూజలు నిర్వహిస్తున్న భక్తులు

ప్రజాశక్తి - పిఠాపురం

దత్త జయంతి ఉత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పాదగయ క్షేత్రంలో దత్తాత్రేయ స్వామివారి ఆలయంలో శ్రీ దత్త జయంతి సందర్భంగా ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. ఆలయ ఇఒ.ఇలవడ్డి శ్రీనివాసరావు, సౌజన్య ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో పాదగయ దేవస్థాన చైర్మన్ ఆగంటి ప్రభాకర్ రావు, శ్రీపాద శ్రీ వల్లభ సంస్థాన చైర్మన్ ఆర్.జనార్దన్, అర్చకులు, భక్తులు,సిబ్బంది పాల్గొన్నారు.

సంతలో మెప్మా అర్బన్ మార్కెట్

మార్కెట్‌లో అమ్మకాలు చేస్తున్న డ్వాక్రా మహిళలు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక సంత మార్కెట్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో వారపు సంత సందర్భంగా అర్బన్ మార్కెట్‌ను నిర్వహించారు. మెప్మా సిటీ మిషన్ మేనేజర్ పెండ్యాల సుజాత ఆధ్వర్యంలో మహిళా సంఘాల సభ్యులు తయారుచేసిన ఆహార ఉత్పత్తులు కాటన్ చీరలు, పట్టు చీరలు, ఫ్యాన్సీ చీరలు, గాజులు, ఫినాయిల్, నీలిమందు, బ్లీచ్ పౌడర్, డెస్ మెటీరియల్, మేకప్ కిట్, వన్ గ్రామ్ గోల్డ్, ఆర్టిఫిషియల్ జువెలరీ, మోడీ కేర్ ప్రొడక్ట్స్, డ్రింక్స్, పాప్‌కార్న్, మసాలాలు, వడియాలు, మట్టి బొమ్మలు, ఆర్గానిక్ స్కిన్ కేర్ ప్రొడక్ట్స్, మట్టి గాజులు తదితర ఉత్పత్తులను స్టాల్ ఏర్పాటు చేసి సంతలో కొనుగోలుదారులకు విక్రయించారు. ఈ కార్యక్రమంలో సిఒ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ నమూనా పటంపై అవగాహన

గ్రామ నమూనా పటాలను పరిశీలిస్తున్న విద్యార్థులు

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని గోరింట, జె తిమ్మాపురం గ్రామాల్లో రాజమహేంద్రవరం వ్యవసాయ కళాశాల ఫైనల్ విద్యార్థులకు గ్రామ నమూనా పటంపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్ శ్యామ్‌రాజ్ నాయక్ గ్రామీణ భాగస్వామ్య విశ్లేషణాత్మక సారాంశపు అంచనాల ఉద్దేశ్యాన్ని వివరించారు. వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ ప్రాంతాల వ్యవసాయ రంగం, వనరులు, పంటల పరిశీలన వంటి అంశాలపై అవగాహన పెరుగుతుందన్నారు. రైతులతో నిర్వహించిన సమావేశంలో గ్రామ నమూనా పటం ద్వారా గ్రామంలోని వ్యవసాయ భూములు, నీటి వనరులు, ప్రభుత్వ కార్యాలయాలు వంటి అంశాలపై రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఏరువాక కేంద్రం కో-ఆర్డినేటర్ సిహెచ్.నరసింహారావు మాట్లాడారు.

కష్టాల కొలిమిలో 104 ఉద్యోగులు

- 3 నెలలుగా పెండింగ్‌లో వేతనాలు
- ఉద్యోగ భద్రత లేక విలవిల
- సక్రమంగా అందని పిఎఫ్ సొమ్ములు
- పట్టించుకోని ప్రభుత్వం

ధర్నా కార్యక్రమంలో మాట్లాడుతున్న యూనియన్ నాయకుడు(ఫైల్ ఫోటో)

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

104 వాహనాల్లో పని చేస్తున్న డ్రైవర్, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతున్నారు. అనేక ఏళ్లుగా ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు అందించడంలో కృషి చేస్తున్న వీరంతా ఉద్యోగ భద్రత లేక అల్లాడుతున్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు అందకపోవడంతో కుటుంబ పోషణ కష్టంగా మారిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎప్పటికైనా ప్రభుత్వం ఆదుకుంటుందని ఆశిస్తున్న ఉద్యోగులందరికీ నానాటికీ నిరాశ ఎదురవుతుంది. ఇచ్చే అరకొర వేతనాలను సకాలంలో చెల్లించకపోవడంతో సమస్యలు తప్పడం లేదు. నెలలు తరబడి జీతాలు పెండింగ్‌లోనే ఉంచుతుంది.

ఉద్యోగ భద్రత కల్పించాలి

104 పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించాలి. సిఎం ఇచ్చిన హామీని అమలు చేయాలి. ఉద్యోగుల న్యాయమైన కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. కనీస వేతనాలు ఇచ్చి ఆదుకోవాలి. 104 వాహనాలకు ఫిట్‌నెస్ ఉండేలా చర్యలు తీసుకోవాలి. పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను పక్కాగా అమలు చేయాలి.

-దువ్వా శేషబాబ్జి, జిల్లా గౌరవ అధ్యక్షులు, 104 ఉద్యోగుల సంఘం

ఉద్యోగ భద్రత ఏదన్నా..

తమను నేరుగా కాంట్రాక్ట్, ఆఫ్కాస్‌లో చేరుస్తామని సిఎం జగన్ 2019 అక్టోబర్ 31న హామీ ఇచ్చారని, కానీ నేటికీ హామీ అమలు కావడం లేదని ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. జగన్ తన ఐదేళ్ల పాలన ముగుస్తున్నా ఉద్యోగ భద్రత కల్పించడంలో పూర్తిగా విఫలం అయ్యారని వారు చెబుతున్నారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఇంటి ముంగిటనే మెరుగైన వైద్యసేవలు అందాలనే ఉద్దేశంతో నాటి సిఎం వైఎస్.రాజశేఖరరెడ్డి 104 వాహన సేవలు 2008లో ప్రవేశపెట్టినప్పటి నుంచి నేటి వరకు నిరంతరం సేవలు అందిస్తూనే ఉన్నామన్నారు. మన ప్రభుత్వం అధి కారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తానని, వేతనాలు పెంపు అమలు చేసి ఉద్యోగుల కుటుంబాల్లో చిరు నవ్వులు చిందిస్తానని ఇచ్చిన హామీను మరిచిపోవడం శోచనీయ మని మండిపడుతున్నారు.

వేతనాలు ఇవ్వడంలో అలసత్వం

104 సిబ్బందికి గత 3 నెలలుగా పూర్తి స్థాయిలో వేతనాలు అందడం లేదు. ఏడాదిలో 4 సార్లు మాత్రమే (3నెలలు గ్యాప్)లో వేస్తున్నారు. క్రమంగా జీతాలు ఇచ్చిన దాఖలాలు లేవు. టెండర్ ప్రకారం వేతనాలు పెంపు ఊసేత్తడం లేదు. సకాలంలో వేతనాలు అందని పరిస్థితుల్లో కుటుంబ పోషణ కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. నెల నెలా కట్టే వాయిదాలు, ఇంటి ఖర్చులు, నిత్యావసర సరుకుల కొనుగోలుకు అప్పులు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని పలువురు వాపోతున్నారు. జిఒ నెంబర్ 4459 ప్రకారం పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యాలను సక్రమంగా అమలు చేయాల్సి ఉన్నా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదు. యాజమాన్యం చెల్లించాల్సిన ఎంప్లాయర్ కాంట్రిబ్యూషన్ అరబిందో యాజమాన్యం చెల్లించడం లేదు. పిఎఫ్ విషయంలో ప్రభుత్వ రంగ సంస్థల్లో సర్వీస్ ప్రొవైడర్ ద్వారా నిర్వహించబడుచున్న సేవల్లో పిఎఫ్ ఒక వైపు ఉద్యోగి నుంచి మరోవైపు యాజమాన్యం చెల్లించాల్సి ఉంది. కానీ రెండు వైపులా ఉద్యోగుల నుంచే వసూలు చేస్తుండడం దారుణం. ఇస్‌ఐలో కూడా కుటుంబ సభ్యులని చేర్చటం లేదు. ఒక్క వాహనానికి కూడ ఇన్సూరెన్స్ లేదు. పూర్తిగా ఫిట్‌నెస్ లేని వాహనాలను తిప్పుతున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే ఎటువంటి హెచ్చరికలు లేకుండా, లేదు. చిన్న చిన్న కారణాలతో జరిగితే ఉద్యోగులకు భద్రత లేదు. లేబర్ చట్టాలు పూర్తిగా పాటించకుండా విధుల నుంచి అక్రమంగా తొలగిస్తున్నారు. తొలగించిన స్థానాల్లో నియామకాలు చేపట్టి కొత్త ఉద్యోగుల నుంచి రూ.లక్షల్లో అక్రమ వసూళ్లు చేస్తున్నారు.

యువగళం ముగింపు సభకు తరలిన తెలుగు తమ్ముళ్లు

ప్రజాశక్తి - యంత్రాంగం

యువగళం ముగింపు సభకు జిల్లాలోని పలు నియోజకవర్గాల నుంచి పెద్దఎత్తున తరలివెళ్లారు. **జగ్గంపేట రూరల్** టిడిపి యువనేత నారా లోకేష్ పాదయాత్ర ముగింపు సభకు బుధవారం టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో తెలుగు తమ్ముళ్లు తరలివెళ్లారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ లోకేష్ ముగింపు సభలో ఎన్నికల శంఖారావాన్ని పూరిస్తున్నామన్నారు. స్థానిక రావులమ్మ తల్లి ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి విజయనగరం జిల్లా భోగాపురం మండలం పోలిపల్లిలో పాదయాత్ర ముగింపు సభకు జగ్గంపేట నియోజకవర్గం నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు 3250 మంది బయలుదేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి నేతలు, కార్యకర్తలు, జనసైనికులు తరలివెళ్లారు. **సామర్లకోట రూరల్** పట్టణంతోపాటు, రూరల్ మండలం నుంచి టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప క్యాంప్ కార్యాలయం నుంచి ఆయన తనయుడు నిమ్మకాయల రంగనాథ్ ఆధ్వర్యంలో సుమారు 100 కార్లు 15 బస్సులు 25 పైగా టాటా ఏస్ వాహనాల్లో ముగింపు సభకు బయలుదేరి వెళ్లారు. పట్టణ పార్టీ అధ్యక్షులు అడబాల కుమారస్వామి, కార్యదర్శి బడుగు శ్రీకాంత్ ఆధ్వర్యంలో బస్సును ప్రారంభించారు. **రౌతులపూడి** మండలంలోని పలు గ్రామాల నుంచి బుధవారం యువగళం ముగింపు సభకు టిడిపి మండల అధ్యక్షులు తమరాల సత్యనారాయణ, మాజీ ఎంపిపి భాస్కర్‌బాబు నాయకత్వంలో ప్రజలు, నాయకులు,

తాళ్లరేవులో ర్యాలీని ప్రారంభిస్తున్న మాజీ ఎంఎల్ఎ దాట్ల సుబ్బరాజు

కార్యకర్తలు తరలివెళ్లారు. **కాకినాడ** మాజీ ఎంఎల్ఎ వనమాడి కొండబాబు ఆధ్వర్యంలో యువగళం ముగింపు సభకు టిడిపి శ్రేణులు పెద్దఎత్తున తరలివెళ్లారు. సుమారు 150 కార్లు, 5 బస్సుల్లో బయలుదేరిన ర్యాలీకి జగన్నాధపురం చర్చి స్క్వేర్ సెంటర్ వద్ద జెండా ఊపి కొండబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలకు భరోసా కల్పించేలా యువగళం పాదయాత్ర సాగించారన్నారు. ఈ కార్యక్రమంలో నగర అధ్యక్షులు మల్లిపూడి వీరు, తుమ్మల రమేష్, గదుల సాయిబాబా, దండుప్రోలు నాగబాబు, సీకోటి అప్పలకొండ, చెక్క శ్రీనివాస్, పలవల రవి, బంగారు సత్యనారాయణ పాల్గొన్నారు. **తాళ్లరేవు** ముమ్మిడివరం నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జ్ దాట్ల సుబ్బరాజు ఆధ్వర్యంలో నాలుగు మండలాల నుంచి టిడిపి శ్రేణులు సుమారు 150 వాహనాల్లో తరలివెళ్లారు. ఈ ర్యాలీకి సుబ్బరాజు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు గుత్తుల సాయి, దాట్ల పృథ్వీ, నడింపల్లి వినోద్, మండల నాయకులు టేకుమూడి లక్ష్మణరావు, మండల గంగ సూర్యనారాయణ, కట్టా త్రిమూర్తులు, మోపూరి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

కాకినాడలో ర్యాలీని ప్రారంభిస్తున్న కొండబాబు

సామర్లకోటలో సభకు బయలుదేరిన టిడిపి నాయకులు

ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి

ప్రజాశక్తి - కాకినాడ

ప్రతీ ఒక్కరూ రాజ్యాంగం కల్పించిన ఓటుతోనే ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించుకోవాలని కలెక్టర్, నగర పాలక సంస్థ కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు అన్నారు. ఓటు విలువపై ప్రజలకు అవగాహన కల్పించే లక్ష్యంతో బుధవారంకాకినాడలో బైక్‌ర్యాలీ చేపట్టారు. స్థానిక రాజాట్యాంక్ పార్కు నుంచి ప్రారంభమైన ఈ ర్యాలీని ఇన్‌ఛార్జ్ డిఆర్ఒ శ్రీరమణితో కలిసి ఆయన జెండా ఊపి ప్రారంభించారు. కార్పొరేషన్ పరిధిలోని 100 సచివాలయాలకు చెందిన సిబ్బంది, నగరపాలక సంస్థ వివిధ విభాగాధిపతులు, ప్రత్యేకాధికారులు, నోడల్ అధికారులు ర్యాలీలో పాల్గొన్నారు. ప్లకార్డులు, జాతీయ జెండాలు, స్వీప్ బ్యానర్లను చేతబట్టి అడుగడుగునా ఓటు హక్కును ఉపయోగించుకుందాం-ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందాం అని నినదాలు చేశారు. రాజాట్యాంక్ నుంచి ప్రారంభమైన ర్యాలీ శ్రీరామ్ జంక్షన్, పొట్టి శ్రీరాములు విగ్రహం, జెఎన్ సెంటర్, జిజిహెచ్, బాలాజీచెరువు, సూపర్‌బజార్, మసీదు సెంటర్ గోల్డ్‌మార్కెట్, జగన్నాథపురం మీదుగా ఎన్‌టిఆర్ వారధి నుంచి దేవాలయం వీధి, త్రిపురసుందరి ఆలయం, టూటౌన్ ఓవర్ బ్రిడ్జి మీదుగా కళాక్షేత్రంకు వరకు కొనసాగింది. ప్రజలను చైతన్యవంతం చేసేలా ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ఒ నాగనరసింహారావు మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన ప్రతీ ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకుని వచ్చే ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. ఇప్పటికే ఓటు కలిగి ఉన్న ప్రతీ ఒక్కరు ఓటు విలువను తెలుసుకోవాలన్నదే బైక్‌ర్యాలీ ప్రధాన ఉద్దేశ్యమన్నారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 21న స్థానిక ఆనందభారతి గ్రౌండ్‌లో రంగవల్లుల పోటీలు కూడా నిర్వహిస్తున్నామన్నారు. ఇన్‌ఛార్జ్ డిఆర్ఒ శ్రీరమణి మాట్లాడుతూ ప్రజాస్వామ్యదేశంలో ఓటుకు ఎంతో ప్రాముఖ్యత ఉందని, ప్రజలు అవగాహన చేసుకుని ఓటును

ర్యాలీని ప్రారంభిస్తున్న డిఆర్ఒ శ్రీరమణి, కమిషనర్ నాగ నరసింహారావు

వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కార్యదర్శి ఎం.ఏసుబాబు, డిప్యూటీ కమిషనర్ కోన శ్రీనివాస్, మేనేజర్ కర్రి సత్యనారాయణ, టిపిఆర్ఒ. మానే కృష్ణమోహన్, ఉద్యాన సహాయ సంచాలకులు బిబి సిరిల్, తహశీల్దార్ సీతాపతిరావు, ఎఇ ఆర్ఒ.మురళీకృష్ణ పలువురు అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

స్వల్పకాలిక వరి రకాలనే సాగు చేయాలి

దాళ్వా రైతులకు వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ సూచన

ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలిస్తున్న వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

రబీకి సంబంధించి స్వల్పకాలిక వరి రకాలనే సాగు చేపట్టాలని వ్యవసాయ శాఖ జెడి విజయ్‌కుమార్ రైతులకు సూచించారు. వేట్లపాలెంలో ఈ-పంట నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ దాళ్వా సాగు చేసే రైతులందరూ పంట రకం, విత్తన వేదీ, సర్వే నెంబర్లకు చెందిన సకలం కాలేజుల ఆధారంగా ఎవరు పంట అన్నారు. ఆర్‌బికె కేంద్రాల్లో ఇ-పంట నమోదు చేయించుకోవాలన్నారు. మార్చి 31 నాటికి ఇరిగేషన్ కాల్వలకు నీటి సరఫరా నిలుపు దల కానున్న దృష్ట్యా రైతులు వీలైనంత త్వరగా నారుమళ్లు పోసి నాట్లు పూర్తి చేయాలన్నారు. స్వల్పకాలిక రకాలు ఎంటియు-1121, ఎంటియు-1156, ఎంటియు-1153 మాత్రమే సాగు చేసుకోవాలన్నారు. తుఫాన్‌లో పంట నష్టపోయిన రైతుల జాబితాలను ఆర్‌బికెల్లో సోషల్ ఆడిట్ కోసం ప్రదర్శించాలన్నారు. వాటిని పరిశీలించి ఏమైనా అభ్యంతరాలు ఉంటే మార్పులు, చేర్పులుంటే రైతు భరోసా కేంద్రాల్లో విఎఎలకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎఒ ఇమ్మడిశెట్టి సత్య మాట్లాడుతూ సామర్లకోట మండలంలో 1019 హెక్టార్ల పరిధిలో సుమారు 1,424 మంది రైతుల పంట నష్టం నమోదు చేయించుకున్నారన్నారు. వారి కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ జివి.పద్మశ్రీ, విఎఎ నవాజ్, రైతులు ఉన్నారు.

సమ్మె నోటీసు ఇచ్చిన మున్సిపల్ కార్మికులు

ప్రజాశక్తి - పెద్దాపురం

తమ సమస్యల పరిష్కారం కోసం మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు)ఆధ్వర్యంలో ఈనెల 26 నుంచి సమ్మెలోకి వెళ్తున్నట్టు కమిషనర్ జె.సురేంద్రకు సమ్మె నోటీసు అందించారు. ఈ సందర్భంగా సంఘ కార్యదర్శి శివశెట్టి అప్పారావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను పర్మినెంట్ చేస్తానన్న మాటకు నిబంధనలు పెట్టారన్నారు. ఆప్కాస్‌లో ఉన్న వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. ఇంజనీరింగ్ కార్మికులకు రిస్క్ అలవెన్స్ అమలు

కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న కార్మికులు

చేయాలన్నారు. ఈ సమస్యలు పరిష్కరించకపోతే రాష్ట్రవ్యాప్త సమ్మె నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో వర్రే గిరిబాబు, దొండపాటి రాజు, సురేష్, రాజేష్, రాజు, శేఖర్, సిఐటియు నాయకులు డి క్రాంతి కుమార్, సత్యనారాయణ, అన్నవరం తదితరులు పాల్గొన్నారు.

జగన్‌తోనే పేదల అభివృద్ధి

ప్రజాశక్తి - తాళ్లరేవు

పేదల అభివృద్ధి జగన్‌తోనే సాధ్యమని ముమ్మిడివరం ఎంపిపి చైర్మన్ కుడుపూడి శివన్నారాయణ అన్నారు. పి. మల్లవరం పంచాయతీ పరిధి గొందిలో ఉప సర్పంచ్ పంపన రామకృష్ణ అధ్యక్షతన జరిగిన వై ఏపి నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఐదున్నర ఏళ్ల జగన్ పాలనలో మహిళలు, యువత అభివృద్ధికి నోచుకున్నారన్నారు. అంతా నేడు సంతోషంగా నాదరో, జరగాలంటే మళ్లీ సిఎంగా జగన్ రావాలన్నారు. అనంతరం పథకాల లబ్ధిని వివరిస్తూ ఏర్పాటు చేసిన ప్రదర్శన బోర్డును ఆయన ఆవిష్కరించారు. పార్టీ జెండాను గ్రామ కమిటీ కన్వీనర్ పల్లి వీరరాజు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కార్యదర్శి దున్న శ్రీకాంత్, ఎంపిటిసి సభ్యులు దున్నా రాంబాబు, పంచాయతీ కార్యదర్శి సూరంపూడి వెంకటరమణ, తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

బ్యాంక్ సేవలు సద్వినియోగం చేసుకోవాలి

బ్యాంకు సేవలను వివరిస్తున్న మేనేజర్ రాజు

ప్రజాశక్తి - యానాం

యానాం పుదువై బ్యాంక్ అందించే సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మేనేజర్ కొప్పనాతి రాజు అన్నారు. ఈ మేరకు బుధవారం స్థానిక బ్రాంచ్‌లో వినియోగదారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ బ్రాంచ్ రూ.35 కోట్ల అడ్వాన్సులు, రూ.27 కోట్ల డిపాజిట్లు కలిగి ఉందని తెలిపారు.ఫిక్సెడ్ డిపాజిట్లపై అత్యధిక వడ్డీ రేటు, హౌసింగ్ లోన్‌పై అతి తక్కువ వడ్డీ ఇస్తుందన్నారు.

యానాంలో క్రిస్మస్ సందడి.....

క్రిస్మస్ వేడుకల్లో ఎంఎల్ఎ అశోక్

ప్రజాశక్తి - యానాం

యానాంలో క్రిస్మస్ సందడి నెలకొంది. యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక జెబివాడ గార్డెన్స్‌లోని ఆయన కార్యాలయం వద్ద క్రిస్మస్ సందర్భంగా క్రిస్మస్ సందడి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెర్మోన్ మినిస్ట్రీస్ (ఏలూరు) పాస్టర్ జోసెఫ్ కిషోర్, అలాగే కాకినాడ సిఎస్ఐ ఇంటర్నేషనల్ డైరెక్టర్ రెవరెండ్ బిహెచ్.మార్కొరాజు పాల్గొన్నారు. ఎంఎల్ఎ అశోక్ ఈ సందర్భంగా భారీ క్రిస్మస్ కేకును పాస్టర్ల సమక్షంలో కట్ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రీస్తు బోధనలు అనుసరణీయం అని పేర్కొన్నారు. అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఆర్‌వి.పర్మీ బృందం సంగీత కార్యక్రమం ఆకట్టుకుంది. 2 కార్యక్రమం అనంతరం ఎంఎల్ఎ ఆధ్వర్యంలో విందు ఏర్పాటు చేశారు. యానాం పరిసర ప్రాంతాల నుంచి పాస్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

నైటింగేల్ అవార్డుకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - యానాం

పుదుచ్చేరి వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రయివేటు ఆసుపత్రులు, స్వచ్ఛంద సంస్థల్లో అంకిత భావంతో సేవలందించే నర్సులు, ఎఎన్ఎం, ఎల్ హెచ్‌వీలు తదితరులు 'నేషనల్ ఫ్లోరెన్స్ నైటింగేల్ అవార్డ్' కోసం దరఖాస్తు చేసుకోవాలని పుదుచ్చేరి ఆరోగ్యశాఖ డైరెక్టర్ శ్రీరాములు కోరారు. దరఖాస్తు విధానం, ప్రక్రియ తెలుసు కోవడం కోసం health.py.gov.in వెబ్‌సైట్‌ను పరిశీలించాలని, పూర్తి చేసిన దరఖాస్తులను జనవరి 3లోగా పంపించాలన్నారు.

రవిశంకర్‌కు బెస్ట్ టీచర్ అవార్డు

ప్రజాశక్తి - గండేపల్లి

సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీ అసోసియేట్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవిశంకర్ కు 'అసోసియేషన్ ఆఫ్ ఫార్మసీ టీచర్స్ ఆఫ్ ఇండియా' ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాఖ నుంచి 2022 సంవత్సరానికి బెస్ట్ టీచర్ అవార్డుకు ఎంపికయ్యారని ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి తెలిపారు. డాక్టర్ రవిశంకర్ ఫార్మసీ రంగంలో 33 సంవత్సరాల ఉపాధ్యాయులుగా సుదీర్ఘ అనుభవంతో ఎందరో విద్యార్థులకు మార్గదర్శకులుగా నిలిచారని, ఫార్మసీ రంగంలో ఎన్నో నూతన ఆవిష్కరణలకు కృషి చేశారని అన్నారు. 2014లో జెఎన్‌టియుకె నుంచి బెస్ట్ టీచర్ అవార్డు అందుకున్నారని, రాబోవు జనవరి 6న రాజమహేంద్రవరంలో విజ్ఞాన్ కాలేజ్ ఆఫ్ ఫార్మసీ కళాశాలలో జరిగే నేషనల్ కాన్ఫరెన్స్‌లో ఫార్మసీ కౌన్సిల్ ఆఫ్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ ఎం.పటేల్ చేతుల మీదుగా ఈ అవార్డును అందుకుంటారని తెలిపారు. బెస్ట్ అవార్డుకు ఎంపికైన రవిశంకర్‌కు ఆదిత్య విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఎన్.శేషారెడ్డి, క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ ఎం.శ్రీనివాస్ రెడ్డి, వివిధ కళాశాలల ప్రిన్సిపాల్స్, విభాగాధిపతులు, ఉపాధ్యాయ ఉపాధ్యాయేతర సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.

ఘనంగా కాలభైరవ అష్టమి పూజలు

పూజలు నిర్వహిస్తున్న అర్చకులు

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

స్థానిక భీమేశ్వర ఆలయంలో ఉన్న కాలభైరవ స్వామి జయంతి సందర్భంగా ఉపాలయంలో బుధవారం కాలభైరవ అష్టమి పూజలు ఘనంగా నిర్వహించారు. ఆలయ ఇఒ. డి.నాగమల్లేశ్వరరావు ఆధ్వర్యంలో అభిషేక్ పండిట్ వేమూరి సోమేశ్వర శర్మ, సన్నిధిరాజు వెంకన్న, చెరుకూరి రాంబాబు బృందం ప్రత్యేక పూజలు చేపట్టి స్వామివారిని అలంకరించారు. తరలివచ్చిన భక్తులకు ప్రసాదాలు పంపిణీ చేశారు.

దస్తావేజులు పోయినవి

పూర్వపు పశ్చిమ గోదావరి జిల్లా, ప్రస్తుతం తూర్పు గోదావరి జిల్లా, నల్లజర్ల మండలం, దూబచర్ల గ్రామం, డోరు నెంబరు 3-176 నకు చెందిన కనసాని జగదీశ్వరి, భర్త: సత్యనారాయణ అను నా యొక్క ఇంటి ఒరిజినల్ దస్తావేజులు పోయినవి. దస్తావేజు నెం. 625/2009, డి.15-12-2023వ తేదీ శుక్రవారం నాడు పనిమీద దూబచర్ల నుండి భీమడోలు వచ్చినప్పుడు, భీమడోలులో ఈ దస్తావేజులు పోయినవి. దొరికినవారు ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరని నా మనవి.

కనసాని జగదీశ్వరి
సెల్: 90305 41449

ఒరిజినల్ దస్తావేజు పోయినది

తూర్పు గోదావరి జిల్లా, రాజమహేంద్రవరం పట్టణం, లలితానగర్, డోరెం.17-29-21 కాపురస్తులు అయిన బత్తుల కొండయ్య గారి కుమారుడు బత్తుల వెంకటసాయిరెడ్డి అను నేను నా పేరున రిజిష్టరైన దస్తావేజు నెం.6108/2019 తేది.13-9-2019 SRO పిడింగొయ్యి నెం.6108 గల ఒరిజినల్ దస్తావేజు 15-12-2023వ తేదీన నా పనిపై తిరుగుచుండగా CTRI కాపురస్తులు అయిన MNRC యాదవ్ గారికి ఇవ్వటకు బయలు దేరి వెళ్లుచుండగా మార్గం మధ్యలో పడిపోయినది. ఎవరికైనా దొరికిన యెడల ఈ క్రింది అడ్రస్‌కి తెలియపరచవలసినదిగా కోరుచున్నాను.

బత్తుల వెంకట సాయిరెడ్డి
డోరునెం.17-29-21, జెబిపురంలో మెట్ట, లలితానగర్, రాజమహేంద్రవరం. సెల్: 9912174444